క్లుప్తంగా

ఇష్టానుసారం పనులు.. వాహనదారుల ఇబ్బందులు



వరదనీటిని పరిశీలిస్తున్న ఈఈ కృష్ణచైతన్య, ట్రాఫిక్ సీఐ రాజు

కుత్బుల్లాపూర్: సుచిత్ర నుండి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే రోడ్డులో భాగ్యలక్ష్మి కాలనీ వద్ద వర్షం పడ్డ ప్రతిసారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. సీఆర్ఎంపీ నిధుల ద్వారా చేపట్టిన రోడ్డు వెడల్పు, డ్రైనేజీ నిర్మాణం పనులను కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నిర్వహించడం మూలంగా ఎక్కడికక్కడే వర్షపు నీరు జామ్ అవుతూ వస్తుంది. దీంతో వర్షం పడ్డ ప్రతిసారి గోదావరి హోమ్స్, భాగ్యలక్ష్మి కాలనీ, జయరామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నిత్యకృత్యంగా మారింది. శనివారం అల్వాల్ ట్రాఫిక్ సిఐ రాజు, ఇంజనీరింగ్ అధికారులు కృష్ణ చైతన్యలు సిబ్బందితో కలిసి వర్షపు నీటిని తొలగించే ఏర్పాట్లు చేయగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

నిజాంపేట్: సాంకేతికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిని ఇంకా ఎంతో సాధించాల్సిన అవసరం ఉందన్ని రాహ్‌ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ డా.సారిక కుల్‌కర్ణి అన్నారు.శనివారం బాచుపల్లిలోని విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కాలేజీలో 'సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధన వాగ్దానం నుంచి వాస్తవికత వైపు' అనే ఇతి వృత్తంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.సారిక కుల్‌కర్ణి మాట్లాడుతూ రాహ్ ఫౌండేషన్ ద్వారా తాము సాధిస్తున్న సామాజికభివృద్ధిని వివరించారు. విజేఐఎం చైరపర్సన్ కె.హరిశ్చంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులు పరిశీలించిన బీజేపీ నేతలు



కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ గోదావరిహోమ్స్‌లో శనివారం మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న కోల్ నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. కోల్ నాలా పనుల నేపథ్యంలో వరదనీటిని తాత్కాలికంగా డైవర్షన్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల కురుస్తున్న వర్షానికి వెన్నెలగడ్డ చెరువు నీరు గాయత్రినగర్‌లోని రోడ్లపైకి చేరింది. దీంతో స్థానికులు తాము పడుతున్న ఇబ్బందులను భరతసింహారెడ్డి దృష్టికి తీసుకుగా స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వరదనీటిని మళ్లించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలి



ఎన్నికైన నవీన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్‌లను సన్మానిస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు పని చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మద్దికుంట నవీన్ రెడ్డి, బైరి ప్రశాంత్‌గౌడ్‌లు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి భూపతి రెడ్డి శాలువాలతో సన్మానించారు.

అక్రమార్కుల అడ్డా.. చింతల్ బస్‌స్టాప్



చింతల్ బస్ బే వద్ద నిలిపిన ఓ కంపెనీకి చెందిన బస్సు

చింతల్: చింతల్ బస్ స్టాప్ అక్రమార్కులకు అడ్డాగా తయారైందని ప్రయాణికులు వాహనదారులు ఆరోపిస్తున్నారు. బస్టాప్‌ల నిర్వహణ, వాటిపై నిఘా అలోచించడంతో కొంతమంది బడా బాబులకు వసూళ్లకు కేంద్రంగా మారింది. పట్టించుకోవాల్సిన జీహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, ఆర్టీసీ యంత్రాంగం చేతులెత్తేయడంతో బడా బాబులకు అంది వచ్చిన అవకాశంగా మార్చుకుంటూ జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. బాలానగర్- నర్సాపూర్ రాష్ట్ర రహదారిలో ఉన్న చింతల్ బస్టాప్ సుమారు మూడు నాలుగు బస్టాప్‌లతో ఉంటుంది. కుత్బుల్లాపూర్‌లోని ఓ భాగం ప్రజలు చింతల్ బస్‌స్టాప్ కేంద్రం నుంచి తమ రాకపోకలు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఎప్పుడు రెడీగా ఉండే ఈ బస్టాప్ కొంతమంది రాకతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కబ్జాల పర్వం ఇలా..

హెచ్ఎంటి గోడకు ఆనుకుని ఉన్న ఈ బస్టాప్ రోజు రోజుకూ కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఓవైపు జీహెచ్ఎంసీ మరుగుదొడ్డి పక్కనే సీట్ టాయిలెట్ ఆ పక్కనే వచ్చిరు చాపల మార్కెట్, ఆ పక్కనే మటన్ దుకాణం, ఆ పక్కనే రంగుల దుకాణం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దుకాణాలు బస్టాప్‌ను ఆనుకొని రోజుకు ఒక డబ్బా వెలుస్తోంది. నిత్యం రద్దీగా ఉండే బస్టాప్ ఈ కొత్త దుకాణాల రాకతో ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూసే సమయంలో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండు మూడు బస్సులు ఒకేసారి వస్తున్నాడంతో ప్రయాణికులు తికమక పడి ఒక బస్సు ఎక్కాల్సిన వారు మరో బస్సు ఎక్కుతూ ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు జీడిమెట్ల, బొంతపల్లి తదితర పారిశ్రామిక వాడలకు వెళ్లాల్సిన కార్మికులు ఎక్కేందుకు ఇదే బస్టాప్ వారి కంపెనీలకు చెందిన బస్సులు నిలుపుతుండడంతో బస్టాప్ మరింత రద్దీగా ఉంటుంది. పలు పరిశ్రమలకు చెందిన ప్రైవేట్ బస్సులను ఇతర ప్రాంతాల్లో నిలవాలని ట్రాఫిక్ పోలీసులు అప్పుడప్పుడు మరోచోట స్టాప్‌లు ఏర్పాటు చేసిన అవి మూడు నెలల ముచ్చటగానే మారుతూ నాలుగు రోజు యదా స్థానంలోని బస్సులో నిలుపుతూ వారి కంపెనీలకు చెందిన సిబ్బందిని తీసుకు వెళుతుంటారు.

ఆర్టీసీకి గండి కొడుతున్న కంపెనీల ప్రైవేటు బస్సులు

ఐడిపిఎల్ చౌరస్తా చింతల్ బస్టాప్ గాజుల రామారం చౌరస్తా, షాపూర్ నగర్ కూరగాయల మార్కెట్ తదితర బస్టాప్ ల వద్ద ఈ ప్రైవేట్ బస్సులు నిలిపి చేసి వారి యొక్క సిబ్బందిని తీసుకువెళ్లే గ్రామంలో ప్రయాణికులను సైతం సదర్ ప్రైవేట్ బస్సు డ్రైవర్లు తీసుకు వెళ్తూ ఆర్టీసీ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో పెద్దగా ఉంటున్న కారణంగా ఆర్టీసి బస్సులో వెళ్లలేని ప్రయాణికులు ఇటువంటి ప్రైవేటు కంపెనీలకు చెందిన బస్సుల్లో వెళ్తూ ఆర్టీసీకి గండికోట ప్రయత్నం చేస్తున్నాను ఎటువంటి సందేహం లేదు. ఆర్టీసీ అధికారులు జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి అధికారులు, బస్ స్టాప్ ల వద్ద ఏర్పాటు చేస్తున్న ప్రైవేట్ దుకాణాలను తొలగిస్తారు లేక మామూలు వసూలు చేస్తున్న వారికి మద్దతుగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.





చింతల్ బస్టాప్ సమీపంలో హెచ్ఎండీ గోడను ఆనుకుని ఏర్పాటు చేసిన దుకాణాలు..

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



కావ్య అవెన్యూలో విద్యుత్ సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి

నిజాంపేట్: విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్న స్థానికుల ఫిర్యాదుతో కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి శనివారం ఉదయాన్నే వర్షంలోనే కావ్య అవెన్యూ కాలనీలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా భారీ వర్షాల కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవుతుండటంతో వర్షం పడిన ప్రతి సారి విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించారు.

వెంటనే కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి బాచుపల్లి ఏఈ శాంతకుమార్‌కు సమస్యను వివరించి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షం పడ్డ ప్రతి సారి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా స్థానికంగా నెలకొని ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,రోడ్ల సమస్యలను ప్రజలు కొలన్ వీరేందర్‌రెడ్డికి వివరించారు.స్థానికంగా అవసరమైన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్థానికులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విజయ్ కుమార్,రామక్రిష్ణ, శ్రీకాంత్, నవీన్, భరత్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యలు తీర్చండి



డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రెడ్డి ఎవెన్యూ నాయకులు

నిజాంపేట్: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ అన్నారు.

శనివారం నిజాంపేట్‌కు రెడ్డి ఎవెన్యూ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పలు సమస్యలను విన్నవించారు. స్థానికంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్య సమస్యలను వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాత్యనారయణ, ధనంజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం



కృష్ణానగర్‌లో నిలిచిపోయిన డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: అభివృద్ధి పనుల విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణనగర్, వైష్ణవి నగర్‌లలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. వైష్ణవి నగర్, కృష్ణానగర్ లలో గుంతలుగా మారిన రోడ్లను, రోడ్లపై పొంగి పొర్లతున్న డ్రైనేజీ నీళ్లను, నత్త నడకన సాగుతున్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ డ్రైనేజ్, కల్వర్టు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి మూడేళ్లు కావస్తున్నా నేటికి పనులు పూర్తి చేయడం లేదని, దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఎన్నికలప్పుడు ఆగమేఘాల మీద శంకుస్థాపనలు చేసి, ఓట్లు దండుకుని ఆపై పనులు మరిచారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేసానని ప్రగతి యాత్ర చేస్తున్న దంఖా భజాయిస్తున్న ఎమ్మెల్యేకు కృష్ణానగర్‌లో సమస్యలు కనబడటం లేదని ఎద్దేవ చేశారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, బీజేపీ నాయకులు వారాల మహేష్, నేమూరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి



జీడిమెట్ల డీఏంకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

జీడిమెట్ల: కుత్బుల్లాపూర్‌లోని అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకులు జీడిమెట్ల డిపో మేనేజర్ విజయ్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో డీఏంకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని కాలనీల్లో చాలా వరకు బస్సు సర్వీసులను రద్దు చేయడం ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఇతర ప్రాంతాలకు కళాశాలలకు వెళ్లాలంటే కాలనీల నుండి ప్రధాన రోడ్ల వరకు ఆటోల్లో వచ్చి అక్కడ నుండి బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. జీడిమెట్ల డిపో నుండి యాదగిరిగుట్ట, శ్రీశైలం, వేములవాడ లాంటి పుణ్యక్షేత్రాలకు బస్సులు నడపాలని సూచించారు. గతంలో నడిపిన బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. డీఏం కలిసిన వారిలో రాష్ట్ర మాజీ బీజేపీ ఉపాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, కంది శ్రీరాములు, దారం సాయికుమార్, భీమరాజు, వెంకటరత్నం, నాగరాజు, కుమారస్వామి, విజయ్ తదితరులు ఉన్నారు.

నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు

సుభాష్‌నగర్: ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జారీ చేసిన జీఓ 58, 59 ఆన్‌లైన్ దరఖాస్తుల కాలవ్యవధి ఆదివారంతో ముగియనుంది. గత సంవత్సరం 2014 జూన్ నాటికి పొజిషన్లలో ఉన్న వారికి అవకాశం ఇవ్వగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలో 58 జీవో కింద 9331 దరఖాస్తులు అందగా, 59 జీవో కింద 14,518 దరఖాస్తులు పెట్టుకున్నారు. తాజాగా 58, 59 జీవోను 2020 జూన్ వరకు పొడిగించడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావచ్చని రెవెన్యూ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

దరఖాస్తుల ఎంక్వయిరీ మే నెలలో ఉంటుందని సమాచారం.

ఏదీ పారిశుధ్యం?



సాయినగర్‌లో ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న చెత్త

నిజాంపేట్: ప్రభుత్వ పాఠశాల పక్కనే పారిశుధ్యం కరువైంది... మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజు తొలగించాల్సిన చెత్తను తొలగించకపోవడంతో పేరుకుపోయిన చెత్తను కుక్కలు, పశువులు తినేందుకు చెల్లచెదురూ చేస్తుండటంతో పాఠశాల విద్యార్థులకు, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సాయినగర్ ప్రభుత్వ పాఠశాల పక్కనే స్థానికులు చెత్తను పారవేస్తారు.అయితే ఇక్కడ వేస్తున్న చెత్తను మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజు తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. అంతే కాంకుడా వేసిన చెత్తంతా రోడ్డు పాలు అవుతుండంతో పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు, ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు.మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి బహిరంగంగా చెత్తను వేసే ప్రాంతాల్లో పెద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైఎస్సార్‌టీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా మహబూబ్ బాషా



కుత్బుల్లాపూర్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైఎస్సార్‌టీపీ మైనారీటీ విభాగం అధ్యక్షుడిగా గడ్డం మహబూబ్‌బాషా నియమితులయ్యారు. పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశానుసారం శనివారం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దేశిరెడ్డి సురేష్‌రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.

నాయకులతో ఉపకమిషనర్ సమావేశం



నాయకులతో సమావేశమైన కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగతాయారు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఉపకమిషనర్ మంగతాయారు శనివారం సర్కిల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంగతాయారు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జనవరి 1, 2023 వరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫామ్-6, మార్పులు చేర్పుల కోసం ఫామ్-8 లను అందుబాటులో ఉంచామన్నారు.

మంచినీరు వృథా

సుభాష్‌నగర్: సుచిత్ర నుండి కుత్బుల్లాపూర్ వెళ్లే ప్రధాన రోడ్డులో గోదావరి హోమ్స్ వద్ద మంచినీటి పైప్ లైన్ పగిలి పెద్ద ఎత్తున నీరు వృథాగా పోయాయి. ఇక్కడ ప్రతిసారి లీకేజ్ అవడం మరమ్మత్తులు చేయడం తిరిగి లీకేజ్ అవ్వడం పరిపాటిగా మారింది.



సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్సీ



ఎల్ఓసి పత్రాన్ని, అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: నిత్యం ప్రజాసేవలో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని శాసన మండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన మల్లంపేటకు చెందిన వెంకటలక్ష్మి, సుచిత్ర నివాసి సాయిచరణ్, గాగిల్లాపూర్ తాండా నివాసి కె.రేఖలు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో శంభీపూర్ రాజును కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.7.5 లక్షలను మంజూరు చేయించి ఎల్ఓసి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కౌన్సిలర్ శంకర్ నాయక్, నాయకులు హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపిన గాయత్రి విద్యార్థులు



జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులతో శ్రీగాయత్రి కళాశాల యాజమాన్యం

రంగారెడ్డినగర్: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఐడీపీఎల్ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించారు. ఆల్ ఇండియా లెవెల్‌లో 100 లోపు ర్యాంకుల్లో ముగ్గురు విద్యార్థులు, వెయ్యి లోపు ర్యాంకులు 8 మంది, 500మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్డ్స్ ప్రవేశ పరీక్షకు అర్హత సాధించారు. సి.అఖిల 22వ ర్యాంక్, కె.కార్తీక్ (44), సాయిధీరజ్ (48), మొయినుద్దీన్ (215), శ్రావణ్‌కుమార్ (497), అజయ్ (522), అంజన్‌కుమార్ (885), మణిశంకర్ (926) ర్యాంక్‌లతో ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీగాయత్రి కళాశాల డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, డీజీఎం భగవాన్‌రెడ్డి అభినందించారు.